# పెండింగ్ ఉన్న టిట్కో గృహాలకు ఈ నెల ఆఖరు లోపు రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేయ్యాలి.

* టిట్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 12.** తాడేపల్లిగూడెం ఎల్.అగ్రహారం వద్ద టిట్కో గృహాలను సందర్శించిన టిట్కో ఎండి సునీల్ కుమార్ రెడ్డి ఆయన వెంట మునిసిపల్ కమిషనర్ ఏసుబాబు తో శుక్రవారం ఉదయం ఏపీ టిడ్కో %వీణ% శ్రీ సునీల్ కుమార్ రెడ్డి టిడ్కో గృహాలను సందర్శించారు. మొత్తం 5376 గృహాలకు గాను 4208 గృహాలకు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయి మిగతా 1164 గృహాలు పెండింగ్ ఉన్నాయి. పెండింగ్ ఉన్న గృహాలకు ఈ నెల ఆఖరు లోపు రిజిస్ట్రేషన్ కంప్లీట్ చేయాలని, పెయింటింగ్ వర్క్ కంప్లీట్ చేయాలని కమిషనర్ ఏసుబాబు కు ఆదేశించారు. అనంతరం అక్కడ నివసిస్తున్న ప్రజలతో మాట్లాడి అక్కడ సమస్యలు తెలుసుకున్నారు, అక్కడ ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం తో మాట్లాడి అతి త్వరలో పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.

* ఎన్ ఆర్ ఐ మెడికల్ కళాశాల ఆచార్యురాలు, జనరల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కోడే ప్రభాదేవి.
* ఏపీ నిట్ లోని ఉమెన్ గ్రీవెన్ సెల్ ఆధ్వర్యంలో
* విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం.




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 12.** మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎన్ ఆర్ ఐ మెడికల్ కళాశాల ఆచార్యురాలు, జనరల్ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ కోడే ప్రభాదేవి సూచించారు. విద్యా మంత్రిత్వ శాఖ, మహిళ శిశు అభివృద్ధి శాఖల ఆదేశాల మేరకు ఏపీ నిట్ లోని ఉమెన్ గ్రీవెన్ సెల్ ఆధ్వర్యంలో
విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ ప్రభాదేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య, ఆరోగ్యం ఎంతో ముఖ్యమని చెప్పారు. ప్రస్తుత జీవనశైలిలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఆరోగ్యపరమైన జీవనం కోసం వ్యాయామం, ధ్యానం, యోగా వంటి వాటికి కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు. విధి నిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కౌమార దశలో తీసుకోవాల్సిన ఆరోగ్య సంరక్షణ, హెచ్.పి.పి టీకాల ప్రాధాన్యత, మహిళలు తమ ఆరోగ్య శ్రేయస్సుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పవర్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. సైకాలజిస్ట్ శ్రీవాణి మాట్లాడుతూ విద్యార్థినిలు మానసిక సమతుల్యతను ఎలా కాపాడుకోవాలి, భవిష్యత్తును ఉన్నతంగా ఎలా నిర్మించుకోవాలి అనే విషయాలు గురించి తెలియజేశారు. అనంతరం ప్రభాదేవిని, శ్రీవాణిని ఆచార్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ గ్రీవెన్ సెల్ చైర్మన్ డాక్టర్ ప్రత్యూష, డీన్ స్టూడెండ్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమబిందు, విద్యా సంస్థ మెడికల్ ఆఫీసర్ ధర్మ తేజ, పలువురు మహిళా ఆచార్యులు పాల్గొన్నారు.

## కారు ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ

* డి టి ఓ సురేష్ అభినందనలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 12**
కారు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఒకే యూనియన్‌గా వివాదాలు లేకుండా ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం శుభ పరిణామమని జిల్లా రవాణా అధికారి ఆర్. సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జె.ఎన్. రోడ్డులోని రోటరీ క్లబ్ సమావేశ మందిరంలో జరిగిన రాజమహేంద్రవరం కారు ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీ సమావేశానికి ఆర్టీవో ఆర్ సురేష్, స్థానిక అసోసియేషన్ నాయకులు గెద్దం రమణ , పి . నాగేశ్వర రావు , ఎస్ఆర్కేటిఆర్ మల్లిబాబు లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.
ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లో అన్ని కారు ఓనర్స్ అసోసియేషన్‌లు కలిసి ఒకే యూనియన్‌గా ఏర్పడి నూతనంగా ప్రమాణ స్వీకారం చేయడం అభినందయమన్నారు. సమస్యల పరిష్కార దిశగా నాయకులపై నమ్మకం, భరోసా కలిగి ఉండాలని, తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖలో 9 సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం ఉద్యోగుల నమ్మకం ఫలితమని గుర్తుచేశారు. రవాణా శాఖను తమ కుటుంబంగానే భావించాలని సభ్యులకు సూచించారు. ఎన్నికైన నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ అధ్యక్షులు గా మహాలక్ష్మి గుమ్మళ్ల, ఉపాధ్యక్షుడు గా సత్యనారాయణ మట్టపర్తి, కార్యదర్శి గా వీరభద్రరావు మాధవరపు, సంయుక్త కార్యదర్శి గా ఆంజనేయులు మేక, ఖజాంచి గా శ్రీనివాసు మేరెటి, సభ్యులు గా రమేష్ గొంప, షరీఫ్ జోహెబ్, గణపతి చిలకసాని, సత్య వరప్రసాద పాదళ ఎన్నికయ్యారు.

## రూ. 43 లక్షలతో కంబాల చెరువు మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతు పనులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 12:** ప్రజలకు ఉపయోగకరమైన పనులు మాత్రమే కూటమి ప్రభుత్వం చేస్తోందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక కంబాల చెరువు వద్ద ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్‌కు రూ. 43 లక్షలతో మరమ్మతు పనులకు కూటమి నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ 36వ డివిజన్ పరిధిలోని ఇదే షాపింగ్ కాంప్లెక్స్ పై భవనంలో నగర పాలక సంస్థ పర్యవేక్షణలో నిరాశ్రయులు, యాచకుల కోసం రాత్రి నైట్ షల్టర్ ఉందన్నారు. ప్రతి రోజు రాత్రి భోజనాలు పెడుతున్నట్టు తెలిపారు. ప్రస్తుతం షాపింగ్ కాంప్లెక్స్ శిధిల స్థితికి చేరుకుందని, వాటికి మరమ్మతులు చేపట్టతున్నమన్నారు. ఇటీవల గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌కు మరమ్మతులు చేసేందుకు సుమారు రూ. 60 లక్షలతో శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తు చేశారు. అక్కడి షాపింగ్ కాంప్లెక్స్‌కు రక్షణ గోడ పడిపోయిందని, ఉర్దూ అకాడమీ దారుణంగా తయారైందన్నారు. కూటమి ప్రభుత్వం సుమారు రూ.60 లక్షలతో మరమ్మతులు చేస్తేదన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16నుంచి జిల్లాలో సంసద్ క్రీడా మహోత్సవ్ -2025

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 12:** పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహోత్సవ్-2025 కార్యక్రమాలను డిసెంబర్ 16 నుండి 21 వరకు ఎంపీ పురందేశ్వరి మార్గదర్శకత్వంలో, సంబంధిత ఎం ఎల్ ఏ ల సహకారంతో పార్లమెంట్ పరిధిలో సంసద్ క్రీడా మహోత్సవ్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపు, గ్రామీణ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను గుర్తించడం, ఆరోగ్యం - ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించడం ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యాలన్నారు. మొత్తం 18 మండలాల్లో క్రీడలు జరుగుతాయని, చివరి రోజైన 21వ తేదీన మారథాన్ అవార్డు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.
పాల్గొనదలచిన వారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా రూరల్ ఎం ఎల్ ఏ గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంసద్ క్రీడా మహోత్సవ్%-%2025 పోస్టర్‌ను విడుదల చేశారు. యువత సామర్థ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. గ్రామాలు%-%పట్టణాల తేడా లేకుండా యువత పెద్దఎత్తున పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. ఈ మహోత్సవం రాజమండ్రి పార్లమెంట్ పరిధిలో క్రీడా వాతావరణాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.




**ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారి సందేశం**
ఎమ్మెల్సీ సోము వీర్రాజు గారు కూడా సంసద్ క్రీడా మహోత్సవ్-2025 పోస్టర్‌ను విడుదల చేశారు. యువతలో క్రీడలపై ఆసక్తి పెంపు సమాజాభివృద్ధికి కీలకమని, ఈ మహోత్సవం ద్వారా కొత్త ప్రతిభావంతులు వెలుగులోకి వస్తారన్నారు. క్రమశిక్షణ, దృఢ సంకల్పం, ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం క్రీడలు మూల స్తంభాలుగా నిలుస్తాయని తెలిపారు. రాజమండ్రి పరిధిలో ఇంత విస్తృతంగా క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం ఒక మంచి ముందడుగై, ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నక్షలైట్స్ తుపాకీని వదిలి రాజకీయ ప్రజా క్షేత్రం లోకి రావాలి

* రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 12:** నక్షలైట్స్ తుపాకీని వదిలి రాజకీయ ప్రజా క్షేత్రం లోకి రావాలని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్
వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. దేశ పాలకులు హిడ్మా ను ఎంకౌంటర్ చేయటం, కసబ్ ను ఉరి తీయటంలో గల రాజకీయ ఆంతర్యం ఏమిటని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్
మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు. భారత జాతీయ జెండాను గౌరవిస్తునే నక్షలైట్ హిడ్మా సాయుద పోరాటంలో అమరులయ్యారని, ఓవైసీ పాకిస్తాన్ ఇస్లాంకు జై అంటూనే భారత జాతీయ గీతాన్ని అగౌరవ పరుస్తు పార్లమెంట్ లో కీర్తిపొందడం పై విస్మయం వ్యక్తం చేశారు. నక్షలైట్ ఉద్యమం స్వదేశీ , విదేశీ , దోపిడి పాలనకు , బానిసత్వానికి వ్యతిరేకంగా పురుడు పోసుకుందని, ఉగ్రవాదం విదేశీ మత ఉన్మాదాన్ని ప్రోత్సహిస్తుందని దేశ పాలకులు మాత్రం
ఉగ్రవాద పాకిస్తాన్ తో శాంతి చర్చలు అంటారని ఆయన ఎద్దేవా చేసారు.
నక్షలైట్ లను తుపాకీలతో కాల్చి చంపేస్తుంటారని, ఆపరేషన్ సిందూర్ వంటి భారతదేశ భద్రతా దాడిని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట విని ఆపేసారని అన్నారు. ఆపరేషన్ కగార్ ను ఎందుకు ఆపటం లేదని, నక్షలైట్ లతో శాంతి చర్చలు జరుపటం లేదని, సామాన్య పౌరులను చంపుతున్న తీవ్రవాదులతో మాత్రం చర్చలు జరుపుటకు ఆశక్తి చూపిస్తు న్నారనిపేర్కొన్నారు. సమ న్యాయం అమలు చేయమని పోరాడుతున్న నక్షలైట్ లను చంపి వేయటంలో మర్మమేమిటో సగటు భారతీయులకు అర్థం కావటం లేదన్నారు .
ఎన్ కౌంటర్ లపై వాస్తవమెంతో కేసుల స్పష్టతపై ఎంత మేరకు నిజం ఉంటుందని దేశానికి నక్షలైట్ లతో ప్రమాదమా , తీవ్రవాదులతో ప్రమాదమా స్పష్టత ఇవ్వగల వేదిక దేశ ప్రభుత్వ వ్యవస్థలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. హక్కుల కోసం పోరాడే నక్షలైట్ లు అడవిలో వుంటున్నారని, జాతీయ గీతాన్ని గౌరవించమనేవారు పార్లమెంట్ సాక్షిగా భారత్ లో జిహాద్ ప్రకటిస్తామని ప్రకటించుకుంటున్న వారు దేశ చట్ట సభల్లో గౌరవించ బడుతున్నారన్నారు.
తీవ్రవాదానికి అనుకూలంగా పార్లమెంట్ లో వాదిస్తున్న వారు ప్రజా ప్రతినిధులు అవుతున్నారని, హక్కులు కోసం మాట్లాడే నక్షలైట్లు ప్రమాధికారులు ఎలా అవుతారని ప్రశ్నినించే వారు ప్రజాస్వామ్యంలో ఉండకూడదా అని అన్నారు. ముంబై తాజ్ హోటల్ లో మారణ కాండ సృష్టించిన కసబ్ ను చట్ట బద్దంగా విచారించి ఉరి తీసారని, భారతదేశ విమానాన్ని కాందహార్ విమానాశ్రయం వేదికగా హైజాక్ చేసిన మసూద్ అజార్ ముష్కరులను పాకిస్తాన్ పంపించారని ఆయన గుర్తుచేశారు.



కగార్ వంటి ఆపరేషన్స్ లేకుండా నక్షలైట్ లను చట్ట బద్దంగా నిర్భందించగల వ్యూహం , సమర్థత ప్రభుత్వాలకు లేదా ప్రశ్నించారు. ఎంకౌంటర్స్ సాయుద పోరాటాన్ని ఆపగలుగుతున్నాయా అనే అంశం పై ప్రభుత్వాలు ఆలోచిస్తున్నాయా అన్నారు. హిడ్మా , తదితరులను చంపి సాయుద పోరాటంలో మెరుగైన మార్పులు సాధించ గలిగారా ! అలజడులకు కారకులవుతున్నారా ! స్వదేశీ ఉద్యమకారులను ఎంకౌంటర్స్ చేయటం . విదేశీ ఉగ్రవాదులను చట్టభద్ధంగా శిక్షించటంలో జరుగుతున్న ప్రభుత్వ వైఖరిని ప్రజలు, మేధావులు తీవ్రంగా ప్రశ్నిస్తున్నారన్నారు. భారత ప్రజాస్వామ్యం ఎటు పోతుందని, విప్లవాన్ని ఎంకౌంటర్ చేయటం, ఉగ్రవాదాన్ని చట్ట బద్దంగా శిక్షించటంలో రాజ్యాంగ భద్రత పట్ల సగటు భారతీయులు సమాధానం కోసం ఎదురు చూస్తున్నారని మేడా అన్నారు.

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు అగ్నికుల క్షత్రియ సంఘాల కృతజ్ఞతలు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 12:** కోనసీమ వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా వానపల్లి గ్రామానికి చెందిన అగ్నికుల క్షత్రియ వర్గీయుడు మాస్కపల్లి త్రిమూర్తులను నియమించినందుకు ఆ వర్గీయులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో త్రిమూర్తులు సహా వర్గ పెద్దలు ఎమ్మెల్యేను కలిసి ధన్యవాదాలు తెలిపారు.
పాయకరావుపేటకు చెందిన గోశాల అప్పలనరసమ్మ ఇప్పటికే సభ్యురాలిగా ఉన్న నేపథ్యంలో, త్రిమూర్తులకు ప్రత్యేక ఆహ్వానితులుగా అవకాశం ఇవ్వడం సంతోషదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వాడపల్లి ఆలయ నిర్మాత పినపోతు గజేంద్రుడి విగ్రహాన్ని ఆలయం వద్ద ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారని తెలిపారు. అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకారాన్ని అందిస్తుందన్నారు.

## అన్నవరంలో సిసి రోడ్లు నిర్మాణాలకు శంకుస్థాపన



**అన్నవరం, పెన్ పవర్ :** కాకినాడ జిల్లా అన్నవరం గ్రామంలో పలుచోట్ల సిసి రోడ్లు నిర్మాణాలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ శుక్రవారం శంకుస్థాపన చేశారు. పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కుమార్ రాజా కార్యదర్శి చక్రవర్తిలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పనితీరుపై ఆరా తీశారు. గ్రామంలో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు సూచిస్తూ సత్వరమే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం సుబ్బరాయపురం బీసీ కాలనీలో నూకాలమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. వెలమపేటలో లక్ష్మీ గణపతి ఆలయం వద్ద సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రైల్వే స్టేషన్ రోడ్డులోని ఎన్టీఆర్ సెంటర్లో గ్రామపంచాయతీ భవనములో నూతనంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ప్రారంభోత్సవం చేశారు. కొత్తపేటలోని నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి బత్తుల కుమార్ రాజా, పంచాయతీ కార్యదర్శి చక్రవర్తి, శంఖవరం ఎంపీడీవో కిషోర్, శంఖవరం మండల ఉపాధ్యక్షుడు దారా వెంకటరమణ, జనసేన నాయకులు బాబి, టిడిపి నాయకులు వీర్ల సూరిబాబు,పసుపులేటి చక్రి, బండారు సురేష్ ,పలివెల సతీష్ ,మెరపల నరసయ్య, మద్దు వీరబాబు, పిల్లి ప్రసాద్, రాయవరపు శ్రీను, పోలం చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అడ్డతీగల మండలంలో రాష్ట్ర ఫుడ్ కమిటీ మెంబర్ బి. కాంతారావుసుడిగాలిపర్యటన....



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్ 12:** అడ్డతీగల మండలంలో శుక్రవారం రాష్ట్ర ఫుడ్ కమిటీ నెంబర్ బి. కాంతారావు సుడిగాలి పర్యటన చేశారు. తొలుత గిరిజన సహకార సంస్థ గోదాము మరియురేషన్ డిపోలను తనిఖీ చేశారు. అనంతరం గిరిజన ఆశ్రమ పాఠశాల,ఏపీ రెసిడెన్షియల్ స్కూల్,ఏపీ ఆర్ జూనియర్ కాలేజ్,జడ్పీహెచ్ స్కూల్ మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలని అధికారులకు సూచించారు. చిన్న చిన్న లోపాలను గమనించి సరిదిద్దుకోవాలని, తాను మరలా పర్యటిస్తానని ఇటువంటి లోపాలు మరల పునరావృత్తమైతే కఠిన చర్యలు తప్పవని సంబంధిత అధికారులనుఆయన హెచ్చరించారు. విద్యార్థులతో ముచ్చటించిన ఆయన వారి యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయవచ్చని విద్యార్థులకు ఆయన ఫోన్ నెంబర్ ఇచ్చారు. అనంతరం అడ్డతీగల మండలం ఎల్లవరం జడ్పీ స్కూల్ మధ్యాహ్నం భోజనాలను పరిశీలించి సంతృప్తి చెందారు. అనంతరం ఎల్లవరం, పాపంపేట గిరిజన సహకార సంస్థ రేషన్ డిపోను సందర్శించి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు, రిజిస్టర్లలో లోపాలను గుర్తించి ప్రతి రిజిస్టర్ సరిచూసు కోవాలని మరలా ఇటువంటి పునరావృతం కాకుండా ఉండాలని కాంతారావు హెచ్చరించారు. ఎంఈఓ శ్రీనివాస్, ఎంఈఓ రమేష్, ఫుడ్ కమిటీ సిబ్బంది నళిని కౌసల్యాదేవి, ఏ టి డబ్ల్యు ఇంచార్జ్ చిరంజీవి పాల్గొన్నారు.

